
KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...

సంపుటి: 01 | సంచిక 351 | బుధవారం 03 డిసెంబర్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## నేటి మాట

స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండీ.. బానిస భావాలు కలిగిన వ్యక్తికన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యిరెట్లు మేలు.



-డా.బి.ఆర్.అంబేడ్కర్

## మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్స్‌లు ఓపెన్.. ఎమ్మెల్యే ఆదేశాలు అమలు


2 లో


## కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త.. చివరికి?


2 లో

## ఉరివేసుకొని మహిళ మృతి.. అనాథలైన ముగ్గురు పిల్లలు


2 లో

## సుప్రీం కోర్టులో కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్పకు ఊరట


2 లో

## అవసరం లేకుంటే డిలీట్ చేయవచ్చు.. సంచార్ సాథీ' యాప్ గందరగోళంపై కేంద్ర మంత్రి క్లారిటీ



2 లో

## సర్పంచ్ పదవి కోసం అన్ని పార్టీలను కలిపేశారు



2 లో

## గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్.. 12 మంది విద్యార్థులకు అస్వస్థత, ఒకరికి సీరియస్


2 లో

## హిల్ట్ పాలసీ వివాదం.. పోరుబాటకు సిద్ధమైన బీఆర్ఎస్



2 లో

'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పై రాజకీయ వివాదం తగ్గడం లేదు. హిల్ట్ పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. హిల్ట్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీలోని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీనియర్ నాయకులతో కూడిన 8 నిజనిర్ధారణ కమిటీలను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా నియమించారు. ఈ బృందాలు రేపు, ఎల్లుండి హిల్ట్ పరిధిలోకి వచ్చే పారిశ్రామిక వాడల్లో పర్యటించి ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించనున్నారు.

**కేటీఆర్ దిశానిర్దేశం:**

హిల్ట్ భూముల వ్యవహారంలో ఫ్యాక్ట్ ఫైండ్ కమిటీలను ఏర్పాటు చేసిన కేటీఆర్ ఈ సందర్భంగా కమిటీలలోని నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.5 లక్షల కోట్ల కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ.5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డారు.


## ఓటరు లిస్టులో పేర్లు మిస్సింగ్.. హైకోర్టులో సంచలన పిటిషన్



2 లో

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి కొనసాగుతోన్న వేళ రాష్ట్రంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఓటరు లిస్టులో తమ పేర్లు రాలేదంటూ నల్గొండ జిల్లా దామరచర్ల గ్రామ పంచాయతీకి చెందిన ఓటరు బంటు రేణుక రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆమె పిటిషన్‌పై మరో రెండు రోజుల్లో విచారణ జరగనుంది. అయితే, మహబూబ్ నగర్ డీఎస్పీకి కూతురు అయిన రేణుక ఈ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని అనుకుంది. తీరా చూస్తే ఓటరు జాబితాలో తన పేరు లేకపోవడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు సూచనాప్రాయంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని చెప్పినట్లుగా సమాచారం.

# సర్పంచ్ పోరు సునామీ
## ఎమ్మెల్యేలకే టక్కర ఇస్తున్న మేనిఫెస్టోలు!




- సర్పంచ్ పోరు హీటెక్కిన తెలంగాణ - హామీల వర్షం
- ఓట్ల కోసం బాండ్ పేపర్లు, ఏకగ్రీవ ప్రయత్నాలు వేడెక్కింపు
- ఎమ్మెల్యే స్థాయి హామీలతో వైరల్ అవుతున్న మేనిఫెస్టోలు
- ఇన్సూరెన్స్ నుంచి అంబులెన్స్ వరకు - ఎవరి హామీ ఏంటి?
- కోటీ రూపాయల అభివృద్ధి పనుల వాగ్దానాలు, వేలం పాటల సందడి
- “మా పరిస్థితి చూడండి” - మాజీ సర్పంచ్‌ల హెచ్చరికలు
- గెలుపు కోసం ఎవరు విజయమార్గం పడతారు? కాలమే జవాబు

మిగతా 2 లో

తెలంగాణలో పంచాయతీ పోరు హీటెక్కుతోంది. గెలుపు కోసం అభ్యర్థులు హామీల వర్షం కురిపిస్తున్నారు. రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి మొదటి అడుగు కావడంతో ఈ అవకాశాన్ని వదులుకోవద్దని అభ్యర్థులు గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పోటీలో గెలుపు తప్ప ఓటమి ఉండకూడదని ఏకగ్రీవం చేసుకునేందుకు గ్రామస్తులను హామీలతో ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తమపై నమ్మకం కలిగేలా ఏకంగా బాండ్ పేపర్లు సైతం రాసిస్తున్నారు. ఈ క్రమంలో సర్పంచ్ పదవి కోసం గ్రామస్తుల సమక్షంలో ఆశావహులు, అభ్యర్థులు వేలం పాటలకు రెడీ అవుతున్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే చేయబోయే గ్రామానికి చేయబోయే పనులు ఇవేనంటూ ఒకరిని మించి మరొకరు హామీలు గుప్పిస్తున్నారు. దీంతో సోషల్ మీడియాలో అభ్యర్థుల హామీల జాబితాలు వైరల్ గా మారాయి.

## తెలంగాణలో పవన్ సినిమాలు రిలీజ్ అవ్వవు.. : కోమటిరెడ్డి


2 లో

కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలినట్టు ఉంది అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. తెలంగాణ వచ్చి పదేళ్లకు పైగా అవుతోందని అన్నారు. ఇలాంటి సమయంలో తెలంగాణను అవమానించేలా మాట్లాడవదన్నారు. పవన్ కల్యాణ్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెప్పకపోతే ఒక్క సినిమా కూడా ఆడనివ్వము అంటూ హెచ్చరించారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు ఆలస్యం.. మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం



2 లో

తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడంతో పాటు ప్రపంచ దిగ్గజ సంస్థల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేలా ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. డిసెంబర్ 8, 9వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఈ ఈవెంట్ కు అంతర్జాతీయ, జాతీయ ప్రతినిధులను ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న ఏర్పాట్లపై మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు సీఎస్, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## డైవర్షన్ పాలిటిక్స్ బీజేపీకి అలవాటే.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్


2 లో

నేషనల్ హెరాల్డ్ కేసులో ఢిల్లీలోని ఎకానమిక్ ఆఫెన్సెస్ వింగ్ కాంగ్రెస్ అగ్రనేతలపై సహా మరికొందరిపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఆ ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతో పాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్లుగా ఈడీ తీవ్ర ఆరోపణలు చేసింది. వారంతా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కు చెందిన రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది.

## దొడ్డు బియ్యం పురుగుల పాలు.. ఏడు నెలలుగా ఎని సర్కారు


2 లో

ఉగాది నుంచి ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది. అయితే అప్పటికే ఉన్న దొడ్డు బియ్యంపై ప్రభుత్వం సకాలంలో నిర్ణయం తీసుకోకపోవడంతో అనేక గోదాముల్లో ఆ నిల్వలు ముక్కిపోతున్నాయి. దొడ్డు బియ్యానికి పురుగులు పట్టి.. పిండిగా మారుతున్నాయి. మరోవైపు సన్న బియ్యం నిల్వ చేయడానికి స్థలం కొరత ఏర్పడుతున్నది. దొడ్డు బియ్యాన్ని బహిరంగ వేలం వేయాలని అధికారులు భావించినా.. అడుగు ముందుకు పడడం లేదు. వీటిని వేలం వేస్తే ప్రభుత్వానికి రూ.450 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశముంది. బెవరేజెస్ కంపెనీలు, కోళ్ల ఫారాలకు విక్రయించాలని నాలుగు నెలల క్రితం ప్లాన్ చేశారు. కర్ణాటకలో దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండడంతో.. అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రభుత్వానికి సమాచారం పంపారు. వేలంలో ఎక్కువ ధరకు కోట్ చేసిన వారికి ఇవ్వాలని భావించారు. ఇప్పటికే పలుమార్లు దొడ్డు బియ్యం ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మరోపక్క డీలర్లు కూడా తమ వద్ద దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయని, వాపసు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నారు. అయితే సర్కారు సకాలంలో నిర్ణయం తీసుకోకపోవడంతో గత కొన్ని నెలలుగా దొడ్డు బియ్యం నిల్వలు రేషన్ షాపుల్లో, గోదాముల్లో ముక్కిపోతూ.. ఎలుకలకు ఆహారంగా మారుతున్నాయి.

# ఓటరు లిస్టులో పేర్లు మిస్సింగ్.. హైకోర్టులో సంచలన పిటిషన్

మొదటి పేజీ తరువాయి

కాగా, ఓటరు జాబితా నుంచి అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా ఓటును తొలగిస్తే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-226 కింద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసే అధికారం ఉంది. ముందుగా సంబంధిత ఈఆర్ఓ లేదా బీఎల్ఓ కు ఓటు మిస్సింగ్ ఫిర్యాదు చేయాలి. ఫారం-7పై అభ్యంతరం వచ్చిందని, అది తప్పు అని రుజువులతో సహా నిరూపించాలి. ఒకవేళ ఈఆర్ఓ సరైన నిర్ణయం తీసుకోని పక్షంలో జిల్లా ఎన్నికల అధికారి దగ్గర అప్పీల్ వేయవచ్చు. ఇక్కడ నుంచి కూడా న్యాయం జరగకపోతే రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి దగ్గర రివిజన్ పిటిషన్ వేసే అధికారం ఓటరుకు ఉంది. ఈ మూడు దశల్లోనూ న్యాయం జరగకపోతే లేదా ఎన్నికలు దగ్గరపడి సమయం లేని నేపథ్యంలో నేరుగా హైకోర్టులో ఆర్టికల్-226 కింద పిటిషన్ దాఖలు చేయవచ్చని రాజ్యాంగం చెబుతోంది.

# దొడ్డు బియ్యం పురుగుల పాలు..

## ఏడు నెలలుగా పట్టించుకోని సర్కారు

మొదటి పేజీ తరువాయి

1.15 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు

రాష్ట్రంలోని పలు జిల్లాల గోదాముల్లో 90 వేల మెట్రిక్ టన్నులు, రేషన్ దుకాణాల్లో 25 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం స్టాక్ ఉన్నట్లుఅధికారిక గణాంకాల ద్వారా తెలుస్తున్నది. వీటిని కిలో రూ.40 చొప్పున టెండర్లద్వారా విక్రయిస్తే సర్కారుకు భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇంకొంత కాలం పట్టించుకోకుంటే.. ముక్కిపోయి సముద్రంలో పారబోసే పరిస్థితి వస్తుందని డీలర్లు చెబుతున్నారు. పాత స్టాక్ తో సన్న బియ్యం నిల్వ చేసేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వం త్వరగా ఏదో ఒక నిర్ణయం తీసుకుంటే.. వాటిని అక్కడికి తరలిస్తే కొంత నగదు వస్తుందంటున్నారు.

సన్నబియ్యం నాణ్యతపై విమర్శలు

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత సరిగా లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పేదలకు మంచి బియ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నా.. మిల్లర్ల ట్రిక్కులతో సర్కారు అప్రతిష్టపాలవుతున్నదనే విమర్శలు వస్తున్నాయి. సీఎంఆర్ చేసిన తరువాత పౌరసరఫరాల శాఖ కేటాయించిన బియ్యం ఇవ్వకుండా.. గతంలో దళారుల వద్ద కొనుగోలు చేసిన రేషన్?బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి ఇస్తున్నారనే ప్రచారం జరుగుతున్నది. రేవంత్? సర్కారును అప్రతిష్టపాలు చేసేందుకు మిల్లర్లు కుట్రలు చేస్తున్నారనే టాక్ ఉంది.

# మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్స్‌లు ఓపెన్.. ఎమ్మెల్యే ఆదేశాలు అమలు

ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తున్న మద్యం అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో వైన్స్‌ల గురించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. మద్యం షాపుల యజమానులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నేటి నుండి కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్స్‌లను ఓపెన్ చేయనున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాతే పర్మిట్ రూంలోకి అనుమతించనున్నారు.

మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. మద్యం షాపుల నిర్వహణ నియంత్రణ విషయంలో రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్యం షాపుల యజమానులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా మారనున్నది.

# కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త.. చివరికి?

భార్యను చంపి, భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బర్దిపూర్ గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బర్దిపూర్ గ్రామానికి చెందిన గంగారం శ్రీశైలం(37), మంజుల (34) దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. మంగళవారం ఉదయానికి మంజుల హత్యకు గురికాగా, శ్రీశైలం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. టేక్మాల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని, పరిశీలిస్తున్నారు. వీరి మరణాలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో పవన్ సినిమాలు రిలీజ్ అవ్వవు.. సినిమాటో గ్రఫీ మంత్రిగా చెబుతున్నా: కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి

చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఆయన ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉంటారని అన్నారు. కానీ పవన్ కల్యాణ్ కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి డిప్యూటీ సీఎం అవ్వగానే తెలిసి తెలియక మాట్లాడారో కావాలనే మాట్లాడారో కానీ క్షమాపణ చెప్పాలన్నారు. అలా చేస్తేనే కనీసం ఆయన సినిమా ఒకటి రెండు రోజులు అయినా థియేటర్లో ఆడతాయన్నారు. లేదంటే ఆయన సినిమాలు తెలంగాణలో విడుదల అవ్వవని.. సినిమాటో గ్రఫీ శాఖ మంత్రిగా ఈ విషయం చెబుతున్నానని చెప్పారు.

ఇదిలా ఉంటే పవన్ ఇటీవల కోణసీమలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ నాయకులు కోణసీమ పచ్చదనంతో ఉంటుందని అనేవారని ఇప్పుడు కొబ్బరిచెట్లకు మొండాలు కూడా లేవన్నారు. అంత దిష్టి కోనసీమకు తగిలిందన్నారు. నరుడి దిష్టికి నల్లరాయి అయినా బద్దలైపోతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం విడిపోవడానికి కూడా కారణం గోదావరి జిల్లాల పచ్చదనమే అని వ్యాఖ్యానించారు.

# ఉరివేసుకొని మహిళ మృతి.. అనాధలైన ముగ్గురు పిల్లలు

ఆవేశానికి గురై ఓ గృహిణి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి.. ముగ్గురు పిల్లలను అనాధలను చేసిన ఘటన కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. సాక్ష్యుల వివరాల్లోకి వెళితే.. కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీలో మాధవి(33) అనే గృహిణి కుటుంబ కలహాలతో సోమవారం అర్థరాత్రి తన ఇంట్లోని బెడ్ రూమ్‌లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది. బలవన్మరణానికి పాల్పడక ముందు భార్యాభర్తల మధ్య గొడవ జరిగిందని సాక్షుల సమాచారం.

ఆవేశానికి గురైన మాధవి బెడ్ రూమ్‌లోకి వెళ్లి గడియ పెట్టి చీరతో ఉరివేసుకునే ప్రయత్నం చేసింది. అదే క్రమంలో భర్త పిలిస్తే ఎంతకు పలకకపోవడంతో సందేహం వచ్చి డోర్‌ను పగలకొట్టడానికి ప్రయత్నించాడు. ప్రయత్నం విఫలం కావడంతో ఇరుగు పొరుగు వారితో కలిసి పదునైన ఆయుధంతో తలపుల లాక్‌ను పగలగొట్టారు. సమయం మించిపోవడంతో మాధవి మృతి చెందింది. విషయం తెలుసుకున్న మృతురాలి కుటుంబీకులు ఘటన స్థలానికి చేరుకొని భర్తపై చేయి చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు గొడవను సద్దుమనిగేలా చేశారని సమాచారం. మృతురాలి భర్త గౌతమ్ తెల్కపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

వీరికి ముగ్గురు సంతానం. పదకొండేళ్ళలోపు ఇద్దరు, 12నెలల బాబు ఉన్నాడు. మృతురాలి తల్లిదండ్రులది ఉన్నత కుటుంబం కావడంతో వీరికి ప్లాట్లు, నగదు, నూతన ఇంటి కోసమై కొంత మేర నగదు సమకూర్చారు. అంత బాగానే ఉన్న తరుణంలో భర్త గౌతమ్ అదే సమయంలో ఇంట్లో ఉండగానే మృతురాలు బలవన్మరణానికి ఎందుకు పాల్పడిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదనపు కట్నం కోసమా? లేక కుటుంబ కలహాలా..? లేక అక్రమ సంబంధం వంటివి ఏమన్నా ఉన్నాయా...? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయాల్సి ఉంది. మృతురాలి తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మాధవ రెడ్డి తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు ఆలస్యం.. మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ పనుల పురోగతి గురించి మంత్రికి అధికారులు వివరించారు. అయితే పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో ఆర్ అండ్ బీ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం అయితే 3 షిఫ్టుల్లో పని చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

తెలంగాణ రైజింగ్ అంటే కేవలం వ్యాపారం, వాణిజ్యం మాత్రమే కాదు:

ఈ సందర్భంగా ఓ న్యూస్ చానల్?తో మాట్లాడిన శ్రీధర్ బాబు 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమి వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకు వచ్చామన్నారు. తెలంగాణ రైజింగ్ అంటే కేవలం వ్యాపారం, వాణిజ్యం మాత్రమే కాదని సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకువెళ్తామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి విషయంలో తాము భేషజాలకు వెళ్లబోమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తాం.

# డైవర్షన్ పాలిటిక్స్ బీజేపీకి అలవాటే.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో తమ అగ్రనేతలపై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలు పార్లమెంటులో చర్చకు రాకుండా ఉండేందుకు నేషనల్ హెరాల్డ్ కేసును మళ్లీ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉందని.. భయపడే ప్రసక్తే లేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలు ఎప్పుడు వచ్చినా.. ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేయడం బీజేపీకి అలవాటేనని మంత్రి పొన్నం చురకలంటించారు.

# సుప్రీం కోర్టులో కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్పకు ఊరట

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూప్పకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. పోక్సో కేసులో విచారణ కొనసాగించడానికి అనుమతి ఇస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్వర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసు విచారణ పూర్తయ్యే వరకు అన్ని ట్రయల్ కోర్టుల్లో కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించింది. ఇదిలా ఉంటే ఓ మహిళ సాయం కోసం తాను యడ్యూరప్ప నివాసానికి వెళ్లగా తనతో పాటు తన 17ఏళ్ల కుమార్తెను లైంగికంగా వేధించాడని ఆరోపించింది.

డబ్బు ఇస్తానని చెప్పి ఈ విషయాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో యడ్యూరప్పపై పోక్సో కేసు నమోదైంది. ఫిర్యాదు చేసిన తరవాత కొంత కాలానికి బాలిక తల్లి మరణించింది. తరవాత అనే విచారణల అనంతరం అదనపు సిటీ సివిల్ మరియు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కాగ్నిసెన్స్ ఆర్డర్ జారీ చేసి నిందితులను మార్చి 15న కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించారు. అనంతరం యడ్యూరప్ప హైకోర్టును ఆశ్రయించగా ఊరట దక్కలేదు. దీంతో ఆయన ప్రస్తుత పిటిషన్ న సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. తనపై కేవలం రాజకీయలబ్ధి కోసం చేసిన ఆరోపణలేనని పేర్కొన్నారు.

# అవసరం లేకుంటే డిలీట్ చేయవచ్చు.. సంచార్ సాథీ' యాప్ గందరగోళంపై కేంద్ర మంత్రి క్లారిటీ

సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' అప్లికేషన్ పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మొబైల్ ఫోన్లలో ముందే ఇన్‌స్టాల్ చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశంపై ప్రతిపక్షాలు గోప్యతా హక్కుకు ఆటంకం ఏర్పడుతుందని అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంటులో దీనిపై చర్చ జరపాలని మోషన్ దాఖలు చేశారు. ఈ ఆందోళనల నేపథ్యంలో, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టత ఇచ్చారు. ఈ యాప్‌ను ఉపయోగించాలా వద్దా అనేది పూర్తిగా వినియోగదారుల యొక్క వ్యక్తిగత నిర్ణయానికి వదిలివేయబడిన అంశమని ఆయన స్పష్టం చేశారు. ఆయన పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడుతూ.. "మీకు 'సంచార్ సాథీ' అవసరం లేకపోతే, మీరు దానిని తొలగించవచ్చు. ఇది పూర్తిగా ఐచ్ఛికం " అని మంత్రి స్పష్టం చేశారు. ఈ యాప్ గురించి ప్రజలందరికీ తెలియజేయడం ప్రభుత్వ విధి అని మంత్రి సింధియా పేర్కొన్నారు. "ఈ యాప్‌ను ప్రతి ఒక్కరికీ పరిచయం చేయడం మా కర్తవ్యం. అయితే, దానిని తమ డివైస్‌లలో ఉంచుకోవాలా వద్దా అనేది పూర్తిగా వినియోగదారుల ఇష్టం," అని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి, శశి థరూర్ వంటి వారు ఈ యాప్‌ను తప్పనిసరి చేయడం గోప్యతా హక్కుకు భంగం కలిగిస్తుందని విమర్శలు చేసిన నేపథ్యంలో, కేంద్ర మంత్రి చేసిన ఈ ప్రకటన ఈ అంశంపై నెలకొన్న గందరగోళానికి తెరదించింది. 'సంచార్ సాథీ' కేవలం ఒక ఎంపిక మాత్రమేనని, దీని ద్వారా తమ ఫోన్ల భద్రతను ధృవీకరించుకోవచ్చు, దొంగిలించబడిన ఫోన్లను ట్రాక్ చేయవచ్చని ప్రభుత్వం వివరణ ఇచ్చింది.


# గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్..

## 12 మంది విద్యార్థులకు అస్వస్థత, ఒకరికి సీరియస్

ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోవడం లేదు. తాజాగా గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. కలుషిత ఆహారం తినడంతో 13 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో సిబ్బంది వారిని గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

మెనూ సక్రమంగా లేదని అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని విద్యార్థులు తెలిపారు. ఉదయం ఉప్మా వండిన తర్వాత దాంట్లో పురుగులు ఉన్నాయని హాస్టల్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లామని, దీంతో దానిని పారబోశారని చెప్పారు. అంతకుముందు దానిని తిన్న వారు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. వసతి గృహంలో మొత్తం 120 మంది విద్యార్థులు ఉన్నారు.

# మహాత్మా గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ : సీఎం రేవంత్ రెడ్డి



గాంధీ కుటుంబం ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోతీలాల్ నెహ్రూ కుటుంబం ఆగర్భ శ్రీమంతుల కుటుంబం అని వ్యాఖ్యానించారు. ఆ రోజుల్లోనే వేలాది కోట్ల రూపాయలను దేశస్వాతంత్ర పోరాటం కోసం ఖర్చు చేశారన్నారు. మిగిలిపోయిన కొన్ని ఆస్తులను కూడా ఇందిరా గాంధీ దేశం కోసం అంకితం చేశారని చెప్పారు. చివరికి దేశం కోసం ప్రాణత్యాగం కూడా చేశారని అన్నారు. నెహ్రూ పది సంవత్సరాలు జైలు జీవితం గడిపారని చెప్పారు. మహాత్మాగాంధీ 30 సంవత్సరాలు స్వతంత్ర్యం కోసం కొట్లాడారని అన్నారు. కానీ స్వతంత్ర్యం వచ్చిన తరవాత బీజేపీకి చెందిన వారసులు మహాత్మాగాంధీని దారుణంగా హత్య చేశారని వ్యాఖ్యానించారు. సొంత డబ్బులతో గాంధీ కుటుంబం నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రారంభించారని అన్నారు. స్వాతంత్ర్యం సమయంలో దేశం నలుమూలల్లో జరుగుతున్న పోరాటాలను ఆ పత్రికలో ప్రచురించారని చెప్పారు. దేశ స్వాతంత్ర్యంలో నేషనల్ హెరాల్డ్ పత్రికది ప్రముఖపాత్ర పోశించిందన్నారు.

# సర్పంచ్ పదవి కోసం అన్ని పార్టీలను కలిపేశారు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిత్ర విచిత్రమైన రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సాధారణంగా ఒకదానికొకటి పొసగని, బద్ధ శత్రువులుగా భావించే ప్రధాన రాజకీయ పార్టీలు కలిసిపోతున్నాయి. ఒకే అభ్యర్థికి మద్దతు ప్రకటించినట్లు సోషల్ మీడియాలో పోస్టర్లు వైరల్ అవుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చిలుకూరు గ్రామంలో జరిగిన ఈ అసాధారణ సంఘటన ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

చిలుకూరు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కొల్లు పుల్లమ్మ నాగయ్య అనే అభ్యర్థి కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు బలపరిచిన కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. తెలంగాణ రాజకీయాల నేపథ్యాన్ని పరిశీలిస్తే ఇది చాలా అరుదైన అంశం. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది, బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తోంది. ఈ రెండు పార్టీల నాయకుల మధ్య రోజువారీ విమర్శలు, రాజకీయ యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. ఇక టీడీపీ రాష్ట్రంలో తన పూర్వ వైభవాన్ని కోల్పోయినా.. ఒకప్పుడు ప్రధాన రాజకీయ శక్తిగా ఉంది. ఇటువంటి విభిన్న భావజాలాలు, వైరుధ్యాలు ఉన్న మూడు పార్టీలు ఒక సర్పంచ్ అభ్యర్థిని గెలిపించడం కోసం ఒక్కతాటిపైకి రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

పుల్లమ్మ నాగయ్య దంపతులు ఈ మూడు పార్టీల మద్దతుతో ప్రచారం చేసుకుంటున్న పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ పోస్టర్‌ను చూసిన నెటిజన్లు, రాజకీయ విశ్లేషకులు భిన్నంగా స్పందిస్తున్నారు. అనేకమంది సెటైరికల్ కామెంట్స్ సంధిస్తున్నారు. పుల్లమ్మ నాగయ్య దంపతులను ఉద్దేశిస్తూ..'ఈ దంపతులు మామూలోళ్లు కాదు.. అసాధ్యులు, కనీసం ఈ పార్టీల నాయకులు కూర్చొని కూడా మాట్లాడుకోరు.. అలాంటిది వీరు అన్ని పార్టీలను ఒక్కటి చేశారు' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక బీజేపీని కూటమిలో చేర్చకపోవటంపైనా స్పందిస్తున్నారు. 'అయ్యో బీజేపీ ఏం పాపం చేసింది దేవుడా..' అని రాసుకొస్తున్నారు.

కాగా, ఈ పరిణామం రాష్ట్రంలో స్థానిక ఎన్నికల వైఖరిని స్పష్టం చేస్తోంది. ఇక్కడ వ్యక్తిగత పరిచయాలు, అభ్యర్థి బలం, స్థానిక అవసరాలే కీలకం అవుతాయి తప్ప పార్టీల సిద్ధాంతాలు, రాష్ట్ర రాజకీయ వైరుధ్యాలు అంతగా ప్రభావం చూపవనే విషయం తేటతెల్లమవుతుంది. చిలుకూరు గ్రామంలోని ఈ కూటమి.. రాష్ట్ర రాజకీయ నేతలకు, ఓటర్లకు కూడా ఒక విచిత్రమైన సందేశాన్ని పంపుతోంది.

# గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్..

## 12 మంది విద్యార్థులకు అస్వస్థత, ఒకరికి సీరియస్

ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోవడం లేదు. తాజాగా గద్వాల ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. కలుషిత ఆహారం తినడంతో 13 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో సిబ్బంది వారిని గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

మెనూ సక్రమంగా లేదని అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని విద్యార్థులు తెలిపారు. ఉదయం ఉప్మా వండిన తర్వాత దాంట్లో పురుగులు ఉన్నాయని హాస్టల్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లామని, దీంతో దానిని పారబోశారని చెప్పారు. అంతకుముందు దానిని తిన్న వారు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. వసతి గృహంలో మొత్తం 120 మంది విద్యార్థులు ఉన్నారు.

# సర్పంచ్ పోరు సునామీ ఎమ్మెల్యేలకే టక్కర ఇస్తున్న మేనిఫెస్టోలు!

మొదటి పేజీ తరువాయి

**ఎమ్మెల్యేల ఎన్నికలను తలదన్నేలా మేనిఫెస్టోలు:**

మారుతున్న కాలంతో పాటే సర్పంచ్ ఎన్నికల్లో ఇస్తున్న హామీల ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు పల్లెపోరులో అభ్యర్థులు ఇస్తున్న మేనిఫెస్టోలు ఎమ్మెల్యేల ఎన్నికలను తలదన్నేలా ఉన్నాయనే చర్చ జరుగుతోంది. స్థానిక సమస్యలతో పాటు కులాలు, మతాల వారీగా హామీలు ఇస్తునే సామాజిక అంశాలపై కూడా అభ్యర్థులు హామీలు గుప్పిస్తున్నారు. తమను గెలిపిస్తే చేయబోయే పనులు ఇవేనంటూ మేనిఫెస్టో అంశాలను సోషల్ మీడియాల్లో తెగ ప్రచారం చేస్తున్నారు. తనను గెలిపిస్తే గ్రామంలోని ఇంటింటికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని అలాగే ఆడబిడ్డ పుడితే రూ. 5 వేలు, ఇల్లు కట్టుకునే వారికి రూ. 21 వేలు, పెళ్లికి పుస్తె, మట్టెలు ఇస్తానని రంగారెడ్డి జిల్లా కొత్తపేటలో ఓ అభ్యర్థి హామీలు ఇవ్వగా గద్వాల జిల్లా సల్కాపురంలో ఓ అభ్యర్థి గ్రామంలో ఉచిత అంబులెన్స్, గ్యాస్ సిలిండర్లు ఇస్తానని వంద రూపాయల బాండ్ పేపర్ పై ఏకంగా 22 హామీలు రాసి ఇచ్చాడు. తాను ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే సర్పంచ్ పదవి నుంచి తప్పుకుంటానని సైతం స్పష్టం చేశారు. దూరపు బంధువులు రాకముందే రక్షణగా మృతదేహాలకు రిఫ్రిజిరేటర్ సదుపాయం, మరణించిన కుటుంబానికి రూ. 3 వేల ఆర్థిక సాహయం కల్పిస్తానంటూ ఖమ్మం జిల్లాలో ఓ మహిళా అభ్యర్థి పలు హామీలు ఇచ్చారు. ఇక ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామానికి చెందిన ఓ అభ్యర్థి తనను గ్రామానికి సర్పంచ్?గా ఏకగ్రీవం చేస్తే కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తానని ప్రకటించాడు. అంతేగాకుండా ఊర్లోని వీరన్న సామి గుడికి ఎకరం భూమిని విరాళం ఇవ్వడంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేస్తానని బంపరాఫర్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొత్తగట్టు సర్పంచ్ అభ్యర్థి మాడ స్వాతి వెంకట్‌రెడ్డి తాను గెలిస్తే నెల రోజుల్లో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానంటూ తన మేనిఫెస్టోలోని మొదటి హామీగా ప్రకటించారు. నల్గొండ జిల్లా స్థానిక మండలంలోని బంగారిగడ్డ గ్రామ పంచాయతీలో సర్పంచ్ పదవికి వేలం పాట నిర్వహించగా రూ. 73 లక్షలతో మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి ఈ పోస్టును దక్కించుకున్నారు. ఇక్కడ 16 మంది పోటీలో ఉండగా వారంతా తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామని ప్రకటించారు.

**తాజా మాజీల హెచ్చరికలు:** ఇలా గుడులు కట్టిస్తామని, కుల సంఘాలకు పైసలిస్తామని, యువత, మహిళలకు ప్రత్యేక హామీలు ఇస్తూ హోరెత్తిస్తుంటే మరో వైపు హామీలు ఇచ్చే ముందు అభ్యర్థులంతా ఒక్కసారి మా పరిస్థితి ఆలోచించుకోండంటూ తాజా మాజీ సర్పంచ్?లు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల కంటే సొంతంగా డబ్బులు ఇచ్చి పనులు చేయిస్తామని హామీలు ఇస్తుండటంతో గతంలో తాము సర్పంచ్ గిరి చేసి నిండా అప్పుల్లో మునిగిపోయామని ఎడాపెడా హామీలు ఇస్తూ, ఎన్నికల్లో గెలిచేందుకు ఇష్టారీతిగా ఖర్చులు చేసే ముందు ఆలోచించుకోవాలని రాజకీయ పదవుల కోసం మీ సొంత కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టుకోకండని సలహా ఇస్తున్నారు. మొత్తంగా పోటీ పడీ మేనిఫెస్టోలు ఇస్తున్న అభ్యర్థుల్లో ఎంత మంది గెలుస్తారు మరెంత మంది చేతులు కాల్చుకుంటారు అనేది కాలమే సమాధానం చెప్పనుంది.

# హిల్ట్ పాలసీ వివాదం.. పోరుబాటకు సిద్ధమైన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

జనిర్ధారణ బృందాల పర్యటన వివరాలు:

క్లస్టర్-1లో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శిస్తారు.

క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు.

క్లస్టర్-3కు సంబంధించి మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను విజిట్ చేస్తారు.

క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.

క్లస్టర్-5లో తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.

క్లస్టర్-6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు.

క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి కాటేదాన్, హయత్ నగర్‌లో పర్యటిస్తారు.

క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమూద్ అలీ, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శిస్తారు.

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్.టి.ఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ధరావత్ రాములు



ఖమ్మం/వేములవాడ, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్( టిఆర్.టీ.ఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, మూడోసారి ధరావత్ రాములు ని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పుణ్యక్షేత్రంలోని, గౌడ సంఘం భవనంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్( టి.ఆర్.టీ.ఎఫ్ )కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికచేయడం జరిగింది. ధరావత్ రాములు ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం ఎం.పీ.పీ.ఎస్ గుదిమళ్ళ నందు, సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేయుచున్నారు. ధరావతు రాములు సాధారణ కార్యకర్త నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు మట్టా శ్రీనివాసరావు, సింగారపు వేణు, గట్టిగుండ్ల దుర్గయ్య, కర్నె సంపత్ కుమార్, సుంచు బాలకృష్ణ, బానోతు బాలాజీ, జమ్ముల వెంకటేశ్వర్లు తదితరులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ధరావత రాములు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలో కృషి చేస్తానని, తెలిపారు. నేను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవం అవ్వడానికి కృషిచేసిన, రాష్ట్ర గౌఅధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి, చీఫ్ ప్యాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మా రెడ్డి అంజిరెడ్డి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.




## శ్రీ నలంద పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా మెమొరీ మోటివేషన్ ప్రోగ్రాం

### ప్రముఖ మోటివేటర్ దేవేంద్ర ఎస్ఎన్



తొరూరు, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): పట్టణ కేంద్రంలో గల శ్రీ నలంద పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మెమొరీ మోటివేషన్, లైఫ్ స్కిల్స్ ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. బెంగళూరుకు చెందిన ప్రముఖ మోటివేటర్, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ దేవేంద్ర ఎస్ఎన్ మాట్లాడుతూ మంచి వేషధారణ, ఆహారపు అలవాట్లు, నాయకత్వ లక్షణాలు ఉపాధ్యాయులను మరియు పెద్దలను గౌరవించడం, మహనీయుల జీవిత చరిత్రలను, గొప్ప జీవిత లక్షలను కలిగి ఉండడం వంటి అంశాలను విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం వివరించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ 2025%-%26 విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, చదువుతోపాటు లైఫ్ స్కిల్స్ కూడా ఎంతగానో అవసరమని తెలుపుతూ విద్యార్థులను కృషి పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎస్సి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, పదవ తరగతి ఇంచార్జ్ రాము, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన భూక్య సోనియా




నరసింహుల పేట, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): మండలంలోని పెద్ద నాగారం స్టేజి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా భూక్య సోనియా నామినేషన్ వేశారు అనంతరం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి సర్పంచ్ మహిళా అభ్యర్థికి మద్దతు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు మద్దతు పలికారు అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాల అభివృద్ధికి జరుగుతున్నాయని ప్రజలు ఆశీర్వదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందిస్తానని వారు తెలిపారు మహిళా సమస్యలు పోరాటానికి వెనకాడనని ఆయన అన్నారు. మహిళలకు అన్ని రంగాలలో అయ్యేవిధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్.సోమలింగం. దేవీలాల్. యాదమ్మ సునీత బొబ్బ పద్మ అనిల్ వెంకన్న రాజు వెంకన్న తో పాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్పీ చేతుల మీదుగా శ్రీ నలంద విద్యార్థులకు నాసా కిట్స్ బహుమతులు



తొర్రుర్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): విద్యార్థులను అభినందించిన డి.ఎస్.పి కె కృష్ణ కిషోర్ మరియు తొర్రూరు పట్టణ సిఐటి గణేష్ మరియు పాఠశాల యాజమాన్యం తోరూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాల విద్యార్థులకు డిఎస్పి కే కృష్ణకిషోర్ మరియు తొర్రూర్ పట్టణ సిఐ టి.గణేష్ చేతులమీదుగా నాసా కిట్స్ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ నాసా ప్రాజెక్ట్ లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా ఉన్న కార్యక్రమాన్ని అభినందించవలసిందిగా పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ ఎలా వేగంగా అభివృద్ధి చెందుతుందో, విద్యార్థులు దానిని ఎలా అనుసరించి అభివృద్ధి చెందాలో గమనించవలసిన అంశాలను వివరించారు. భూమి నివాసయోగ్యం కానీ సమయంలో అంతరిక్షం అనేది ప్రత్యామ్నాయంగా ఉంటుందని, ఆమోదయోగ్యమైన వాతావరణము, పరిసరాలు గురించిన అవగాహన కలిగి ఉన్నందుకు విద్యార్థులను అభినందించారు. అనంతరం నాసా వారిచే తయారు కాబడిన టీ షర్టు, పెన్ను, నోట్ బుక్ విద్యార్థులకు అందజేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, నాసా ఇన్చార్జిలు రాము మరియు సురేష్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల మోహన గురుస్వామి ఆధ్వర్యంలో 28వ పడిపూజ కార్యక్రమం



కుత్బుల్లాపూర్ , 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీ నెంబర్ 4 సాయిబాబా టెంపుల్ క్లాసిక్ ఎలైట్ అపార్ట్మెంట్ దగ్గర శ్రీశ్రీశ్రీ హరిహర సుత్తులు అయ్యప్ప స్వామి వారి నంద్యాల మోహన గురుస్వామి ఆధ్వర్యంలో 28వ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఆహ్వానించిన వారు ప్రణీత కన్య స్వామి, నరసింహ కత్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలా మహా పడిపూజ చేయటం అయ్యప్పకు ప్రత్యేక పూజలు అభిషేకం,పాలాభిషేకం, నేయాభిషేకం, పులాభిషేకం, నిర్వహించి నంద్యాల మోహన గురుస్వామి, 25వ పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప భక్తులు వచ్చి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొనడం తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు అదేవిధంగా పౌరోహితులు నాగచంద్ర కోటేశ్వర శర్మ వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా విశ్వేశ్వర భజన బృందం నాగరాజు గురుస్వామి, బాలు గురుస్వామి, ఆధ్వర్యంలో ప్రత్యేక అయ్యప్ప పాటల తొ అలరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నంద్యాల మోహన గురుస్వామి, నాగ చంద్ర కోటేశ్వరరావు, నరసింహ కత్తి స్వామి, ప్రణీత కన్య స్వామి, శ్రీను గురు స్వామి, మాధవ గురుస్వామి, రాజేష్ గురుస్వామి, సాయినాథ్ గురుస్వామి, సురేష్,భాస్కర్, బట్టు రాజు, మహేష్,మోహన్, మణికాంత్, మమత శ్రీ శ్రీనివాస్, రఘు, పాల్గొన్నారు ఉపేంద్ర, సుదీక్ష,మహేష్, కోట దుర్గారావు, మణిదీప్, పుష్కర, శ్రీనివాస్, అదేవిధంగా నంద్యాల మోహన శిష్య బృందం పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ సెక్రటరీగా తోట సురేష్



నర్సింహులపేట, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అసోసెట్ జూయింట్ సెక్రటరీగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన తోట సురేష్ నియామకమయ్యారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ కు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మరమ్మత్తు పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



హైదర్ నగర్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ వద్ద సెవెరేజ్ లైన్ మరియు స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్. జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి తక్షణమే శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సెవెరేజ్ లైన్ మరియు స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ ప్రజల సమాచారం మేరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ మరియు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి తక్షణమే శుభ్రపరచాలని అలానే జలమండలి అధికారులను బకెట్ క్లీనింగ్ చేయించాలని చెప్పడం జరిగింది, అలానే జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సిల్ట్ క్లీనింగ్ చేయడం దగ్గరుండి పరిశీలించడం జరిగిందని చెప్పడం జరిగింది, అలానే ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డీజీఎం అడిషనల్ డీజీఎం శివ, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వారి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



ఆల్విన్ కాలనీ, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న మొదటి అంతస్తు స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తు స్లాబు నిర్మాణాన్ని నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షన్ హల్ లో వివాహాది శు భకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ముందడుగు గా ఉంటా..!

### సర్పంచ్ అభ్యర్థి జి.సుదర్శన్ రెడ్డి



వనపర్తి, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): అల్వల గ్రామ అభివృద్ధికి ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తూ ప్రజా సంక్షేమంలో ఉంటున్నానని గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, శానిటేషన్,శుద్ధి నీటి సరఫరా,రహదారుల నిర్మాణం వంటి పనులు ప్రాధాన్యతగా చేపడుతూ గ్రామం అభివృద్ధి కోసం ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాను.పథకాలు ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ చేరేలా స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సహాయంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అని వారు తెలిపారు.తాజాగా చేపట్టిన గ్రామ అభివృద్ధి కార్యక్రమాల లో వ్యవసాయ పొలాలకు రోడ్లు,సీసీ రోడ్డుల నిర్మాణం,డ్రైనేజీ నిర్మాణాలు,ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు నీటి ట్యాంకు మరమ్మతులు మరియు కొత్త పైపులైన్ వేసే పనులు,పాఠశాలలో శుభ్రత మరియు భద్రతా చర్యలు,మహిళల కోసం స్వయం సహాయక సంఘాలకు సహాయం గ్రామ ప్రజలు తీసుకుంటున సంక్షేమానికి అభివృద్ధికి పనిచేస్తానని మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించగలరని వారు అన్నారు.

## భగ్గుమన్న పాతకక్షలు.. వ్యక్తి దారుణ హత్య



ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఏలూరు జిల్లా పూళ్లలో పాతకక్షలు భగ్గుమన్నాయి. ఓ వ్యక్తిని కిరాతకంగా కత్తితో నరికి చంపిన ఘటన మంగళవారం కలకలం రేపింది. భీమడోలు మండలం పూళ్ల గ్రామానికి చెందిన పాతల నాగరాజును అదే గ్రామానికి చెందిన కాంద్రు నాగతేజ అతని సన్నిహితులు కొంతమంది కత్తితో అతికిరాతకంగా నరికి చంపారు. సమాచారం అందుకున్న భీమడోలు పోలీసులు సీఐ యూజే విల్సన్, ఎస్ఐ మదీనాబాషా ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఏలూరు నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు నాగతేజ అదేవిధంగా సహకరించిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆర్టీసీ బస్సులో సీటు కోసం ఘర్షణ.. స్పృహకోల్పోయిన మహిళ



ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఆర్టీసీ బస్సులో సీటు విషయంలో తలెత్తిన వివాదం ఇద్దరు మహిళల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఓ మహిళ స్పృహ కోల్పోవడంతో కలకలం రేగింది. తుంగభద్ర నుంచి కోసిగి మీదుగా ఆదోని వెళుతున్న ఏపీ 0121 నంబర్ గల ఆర్టీసీ బస్సులో ఈ సంఘటన జరిగింది. కోసిగి బస్ స్టాండ్‌లో బస్సు ఆగిన సమయంలో సీటు విషయంలో అగసనూరు గ్రామానికి చెందిన మహిళకు, కోసిగి గ్రామానికి చెందిన మరో మహిళకు మధ్య వాగ్వాదం మొదలైంది. మాట మాట పెరిగి అది కాస్తా తీవ్రమై ఇద్దరూ జుట్టు పట్టుకొని గొడవపడి ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ ఘర్షణలో తీవ్రగాయాలపాలైన అగసనూరు గ్రామానికి చెందిన మహిళ బస్సులోనే స్పృహ కోల్పోయింది. బస్సులోని తోటి ప్రయాణికులు, డ్రైవర్, కండక్టర్ జోక్యం చేసుకుని ఇద్దరికీ సర్దిచెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం బస్సును గమ్యస్థానం వైపు కదిలించారు.

## న్యాయం చేయండి: కేంద్రమంత్రికి లోకేశ్ విజ్ఞప్తి



ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): గతనెల 28,29 తేదీల్లో మొంథా తుపాను కారణంగా ఉధృతంగా వీచిన గాలులు, భారీ వర్షపాతం, వరదలు అనేక గ్రామాలు, వ్యవసాయ భూములను తీవ్రంగా ప్రభావితం చేశాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, హెూంమంత్రి అనిత తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో మంత్రి లోకేష్... హెూం మంత్రి అనితతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొంథా తుపాను నష్టాన్ని వివరిస్తూ... ఈ తుఫాను మొత్తం 24 జిల్లాల్లోని 443 మండలాల పరిధిలో 3,109 గ్రామాలను ప్రభావితం చేసింది. సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టాన్ని చవిచూశారు. పంట మునిగిపోవడం, నదుల ఉద్ధృతి, సముద్ర అలల ప్రభావం వల్ల వ్యవసాయ జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, పౌర సేవా రంగాలకు భారీనష్టం సంభవించింది.

వ్యవసాయ రంగంపై ప్రభావం

తీరప్రాంతం, డెల్టా ప్రాంతాల్లో నిరంతర వర్షపాతం, ఎక్కువ కాలం పంట నీట మునగటం కారణంగా వ్యవసాయ పంటలకు భారీగా నష్టం సంభవించింది. సుమారు 1.61 లక్షల హెక్టార్ల పంటలు (వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, కంది పప్పు, సిరిధాన్యాలు మొదలైనవి) దెబ్బతిన్నాయి. 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. ఉత్పత్తి నష్టాలు సుమారు 4.36లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది.పంటలతో పాటు చెరువులు, కాలువలు, పుంత రోడ్లు దెబ్బ తినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

పండ్ల తోటలు, ఉద్యాన పంటలపై ప్రభావం

సుమారు 6,250 హెక్టార్లలో (33% కంటే అధికం) – అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విపత్తు వల్ల తోటల మద్దతు నిర్మాణాలు ధ్వంసమై రైతులక జీవనోపాధి సవాళ్లను సృష్టించింది. తోటలకు అనుబంధ మౌలిక సదుపాయాలు – నర్సరీలు, షేడ్‌నెట్‌లు, వ్యవసాయ చెరువులు, నిల్వ గదులు, చిన్న నీటి వనరులు కూడా తీవ్రమైన నష్టాన్ని చవిచూశాయి. రాష్ట్ర ప్రభుత్వం సమయోచితంగా చర్యలు తీసుకుని, ప్రజల తరలింపు, సహాయ శిబిరాల నిర్వహణ, SDRF/NDRF బృందాల మోహరింపు, వివిధ శాఖల ద్వారా నష్టాల అంచనా వంటి చర్యలను వేగంగా అమలు చేసింది. ఈ చర్యలు మానవ నష్టాలను తగ్గించడంతోపాటు బాధితులకు నిరంతర సహాయాన్ని అందించడంలో ఇబ్బందులు లేకుండా చేశాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఏపీ తెలంగాణ మధ్య 'దిష్టి' రాజకీయం.. పవన్ కల్యాణ్ క్షమాపణలు చెబుతారా?




ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఏపీ, తెలంగాణ మధ్య దిష్టి రాజకీయం ముదురుతోంది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన దిష్టి వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రులు ఒకరి తర్వాత మరొకరు పవన్‌ను టార్గెట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే ఆయన సినిమాలను తెలంగాణలో ఆడనివ్వబోమని సినిమాటోగ్రఫీ మంత్రిగా ఈ విషయాన్ని తాను చెబుతున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించడం సినీ, రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతోంది. దీంతో పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వ్యవహారం ఇరు రాష్ట్రాల రాజకీయాలను ఎటువైపు మలుపు తిప్పుతాయో అనేది సస్పెన్స్ గా మారింది.

**అసలు పవన్ ఏమన్నారు?:**

గత నెల 26 వ తేదీన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లోని బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా శంకరగుప్తం మెజర్ డ్రెయిన్ లోంచి వస్తున్న సముద్రపు జలాల కారణంగా దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించి బాధిత రైతులతో ముఖాముఖీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గోదావరి జలాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి. రాష్ట్రం విడిపోవడానికి కారణం గోదావరి జిల్లాల పచ్చదనమే. ఆ శాపం తగిలినట్టుంది. కోనసీమ గొబ్బరి చెట్లతో పచ్చగా ఉంటుందని, మీరం తెలంగాణ నాయకులంతా అంటారు. నరదిష్టికి నల్లరాయి కూడా పగిలిపోతుంది అంటారు. ఇప్పుడు కొబ్బరి చెట్ల మొండేలు కూడా లేవు. అత దిష్టి తగిలింది కోనసీమకు అని వ్యాఖ్యానించారు.

**తెలంగాణ నేతల విమర్శలు**

పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తెలంగాణ వారి దిష్టి తగలడం వల్లే కోనసీమ కొబ్బరి చెట్లు పాడవుతున్నాయనే అర్థంలో పవన్ వ్యాఖ్యలుచేయటం పట్ల తెలంగాణ నేతలు భగ్గుమంటున్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫైర్ అవుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ చిరంజీవి చాలా మంచివారని ఆయన బ్యాలెన్స్ డ్ గా మాట్లాడతారని కానీ పవన్ కల్యాణే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడడం బాధాకరం అన్నారు. కోనసీమకు తెలంగాణ ప్రజలు దిష్టి పెట్టారనడం అజ్ఞానం అని రాష్ట్ర ప్రజలకు పవన్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకుంటే పవన్ సినిమాలు ఇక్కడ ఆడనివ్వమని హెచ్చరించారు. మైలేజ్ కోసం మెచ్యూరిటీ లేని మాటలను పవన్ మాట్లాడుతున్నారని మరో మంత్రి వాకిటి శ్రీహరి మండిపడ్డారు. తెలంగాణ వనరులు వాడుకొని మీరు ఈస్థాయికి ఎదిగారు. మీకు తెలంగాణ ప్రజలు ఆలోచన విధానం తెలిసి కూడ మీరు ఇలా మాట్లాడటం సరికాదన్నారు. మంత్రి పొన్నం స్పందిస్తూ ఎక్కడో కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతే దానికి తెలంగాణ ప్రజలను పవన్ తప్పుపట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. తుపాన్‌లో తెలంగాణ మునుగుతుంటే ప్రకృతి వైపరీత్యం అనుకున్నాం తప్ప ఏపీ ప్రజలను తాము తప్పుపట్టలేదన్నారు. పవన్ వివేకవంతుడా అవివేక వంతుడా నాకు తెలియడం లేదన్నారు. పవన్ వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు అక్కడ కూటమిగా ఉన్న తెలంగాణ బీజేపీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. ఇక కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సైతం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పందిస్తూ పవన్ కల్యాణ్ కు సిగ్గుంటే ఆయన వెంటనే కుటుంబసమేతంగా తెలంగాణను విడిచిపెట్టి ఏపీకి వెళ్లిపోవాలని విమర్శించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పందిస్తూ పవన్ కల్యాణ్ నోరు అదుపులో లేకుండా మాట్లాడుతున్నారని, పిచ్చి మాటలు మాట్లాడే వాళ్లు కూడా ఉపముఖ్యమంత్రులు అవుతున్నారన్నారని విమర్శించారు.

ఆరు రోజుల తర్వా గరం గరం:

పవన్ వ్యాఖ్యలు చేసి ఆరు రోజులవుతోంది. ఇప్పటి వరుక ఒకరు ఇద్దరు తెలంగాణ నేతలు మినహా పెద్దగా ఎవరూ స్పందించలేదు. కానీ అనూహ్యంగా నిన్నటి నుంచి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై విమర్శలు పెరగడంపై సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. నిన్నా మొన్నటి వరకు మౌనంగా ఉన్న నేతలంతా ఇప్పుడు ఉన్నపళంగా ఎందుకు పవన్?పై దాడి చేస్తున్నారని జనసేన నేతలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పవన్ పై జరుగుతున్న ఎటాక్ వెనుక కారణాలు ఏమిటీ? అనేది చర్చించుకుంటున్నారు. పవన్ కల్యాణ్?కు తెలంగాణ ప్రాంతం పట్ల ప్రత్యేక అభిమానం ఉందని చెబుతున్నారు. మొత్తంగా బనకచర్ల ఇష్యూ తర్వాత తెలంగాణ, ఏపీ మధ్య రాజకీయంగా అంతా సైలెంట్ అయిపోయింది. ఇటువంటి క్రమంలో తాజాగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వ్యవహారం ఇరు రాష్ట్రాల మధ్య రాజకీయ మంటలు రాజేస్తున్న నేపథ్యంలో మరి పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్తారా లేదా అనేది వేచి చూడాలి.

## ఏపీలో రెండో విడత భూసేకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు




ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇందుకోసం రెండో విడత భూసేకరణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. ఏడు గ్రామాల్లో సుమారు 16,666.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పట్టా భూములు, అసైన్డ్ భూములను సేకరించడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. భారీ మొత్తంలో భూమిని సమీకరించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆ ఏడు గ్రామాలలో ఆసక్తికర చర్చకు దారితీసింది.

ఈ భూసేకరణ ప్రక్రియ యొక్క పూర్తి బాధ్యతను ప్రభుత్వం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ కు అప్పగిస్తూ నిర్ణయించింది. ఈ భూములను ఏ ప్రాజెక్టుల కోసం ఉపయోగిస్తారు, రైతులకు ఎలాంటి పరిహారం అందిస్తారు అనే అంశాలపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అభివృద్ధి పనుల వేగం పెంచే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని భావిస్తున్నప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున భూమిని సమీకరించేందుకు CRDA సిద్ధం కావడం రాష్ట్రంలో ముఖ్యమైన పరిణామంగా పరిగణించబడుతోంది.

## శ్రీశైలంలో గన్ కలకలం



ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): శ్రీశైలం లో గన్ కలకలం రేపింది. టోల్ గేట్ వద్ద వాహన తనిఖీల్లో పోలీసులు ఓ కారును సెర్చ్ చేశారు. అయితే కారు నడుపుతున్న వ్యక్తి వద్ద గన్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆయన్ను విచారించారు. అయితే తాను మధ్యప్రదేశ్ సైబర్ క్రైమ్ ఎస్పై అని చెప్పారు. దీంతో రివాల్వర్, ఐడీ కార్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీశైలం దేవస్థానాన్ని దర్శించుకునేందుకు వచ్చినట్లు సైబర్ క్రైమ్ ఎస్పై తెలిపారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే రివాల్వర్‌తో టెంపుల్ రాకూడదన్న విషయంపైనా పోలీసులు ఆరా తీశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. విచారణ అనంతరం తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## బీజేపీ ద్వారానే.. బీసీలకు రాజ్యాధికారం..!

ఏపీ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): బీజేపీ ద్వారానే బీసీ లకు రాజ్యాధికారం సాధ్యమవుతోందని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. గుంటూరు జిల్లా నాయూ బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నందా బాబ్జీ బీజేపీలో చేరిన నేపథ్యంలో ఆమె మాట్లాడారు. తాను కూడా మూడు నెలల క్రితం బీజేపీలో చేరారని గుర్తు చేశారు. భారత దేశాన్ని ప్రధాని మోడీ ప్రపంచంలో అగ్రదేశంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. మోడీ సంస్కరణలు, సుపరిపాలన చూసి తనలాగే చాలా మంది బీజేపీలో చేరుతున్నారని సునీత వ్యాఖ్యానించారు.

అందరం కలిసి బీజేపీ బలోపేతం కోసం కలిసి పని చేస్తామని ఎమ్మెల్సీ పోతుల చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం అన్ని వర్గాల వారికి మోడీ చేయూతను ఇస్తున్నారన్నారు. మన సనాతన ధర్మాన్ని ఇతర దేశాల వారు పాటిస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ మూడు సార్లు వరుసగా ప్రధాని ఉండటం ఒక చరిత్ర అని వ్యాఖ్యానించారు. ప్రజల బలం ఉంది కాబట్టే హ్యాట్రిక్ విజయం సాధించారని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. బీసీలు చట్ట సభలకు వెళ్లేందుకు యాభై శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీలు ఆర్థికంగా ఎదగడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళ లకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేలా అందరూ కలిసి పని చేయాలని పోతుల సునీత పిలుపునిచ్చారు.



# విస్తరిస్తున్న స్క్రబ్ టైఫస్.. ఎలా గుర్తించాలి చికిత్స ఏమిటి, ఏం జాగ్రత్తలు పాటించాలి?

హెల్త్ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): కరోనా సమయంలో ప్రజలు ఎంత విలవిలలాడిపోయారో అందరికీ తెలిసిందే. చాలా మంది ప్రాణాలను కోల్పోయారు. ఈ క్రమంలో అప్పటి నుంచి కొత్తగా ఏదైనా వ్యాధి వ్యాప్తి చెందుతుందంటే ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురై బెంబేలెత్తిపోతున్నారు. కొత్త వ్యాధులపై చాలా మందిలోనూ తీవ్రమైన భయాందోళనలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రస్తుతం స్క్రబ్ టైఫస్ అనే మరో వ్యాధి వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, సరైన సమయంలో అప్రమత్తంగా ఉండి చికిత్స తీసుకుంటే సరిపోతుందని, దీని వల్ల భయభ్రాంతులకు గురి కావల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే అసలు ఈ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, దీని లక్షణాలు ఎలా ఉంటాయి, ఎలాంటి చికిత్స అందిస్తారు, ఏమేం జాగ్రత్తలను పాటించాలి.. అన్న సమస్త విషయాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.

**బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చే వ్యాధి..**

స్క్రబ్ టైఫస్ అనేది ఓ తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ వ్యాధి. పలు రకాలు పురుగులు కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. అనే బ్యాక్టీరియా ఈ వ్యాధిని కలగజేస్తుంది. ఆసియా, ఆస్ట్రేలియా, పసిఫిక్ దీవులు తదితర ప్రాంతాల్లో నివసించే వారికి ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అయితే ఈ వ్యాధి కొత్తగా వచ్చిందేమీ కాదు, ఎప్పటి నుంచో ఉన్నదే. కానీ ప్రస్తుతం పలు చోట్ల ప్రజలకు ఇది వ్యాప్తి చెందుతోంది. కొన్ని చోట్ల కొందరు బాధితులు మరణించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కనుకనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి కరోనాలాగా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందదు. కేవలం పురుగులు కుట్టడం వల్లనే వస్తుంది. ఇక ఈ వ్యాధి వచ్చిన వారిలో పలు లక్షణాలు కనిపిస్తాయి.



**లక్షణాలు..**

స్క్రబ్ టైఫస్ వచ్చిన వారికి మొదటి వారం రోజుల వరకు దాదాపుగా ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ వారం రోజుల తరువాత నుంచి శరీరంలో పలు లక్షణాలను గమనించవచ్చు. ముఖ్యంగా తీవ్రమైన జ్వరం వస్తుంది. వణుకు కూడా ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు ఉంటాయి. పురుగులు కుట్టిన చోట చర్మంపై పెద్ద ఎత్తున దద్దుర్లు వస్తాయి. ఆ ప్రాంతం అంతా నలుపు లేదా ఎరుపు రంగులోకి మారి దురద పెడుతుంది. చర్మంపై ఇతర భాగాల్లోనూ కొందరికి దద్దుర్లు వచ్చి దురద పెడుతుంటాయి. తీవ్రమైన దగ్గు ఉంటుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. సాధారణంగా యాంటీ బయోటిక్స్, జ్వరం, ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలకు చెందిన మందులను డాక్టర్లు ఇస్తారు. అందువల్ల ఈ వ్యాధి వచ్చిన వారు దాదాపుగా హాస్పిటల్‌లో చేరకుండానే చికిత్స తీసుకోవచ్చు. కానీ కొందరికి హాస్పిటల్‌లో చికిత్స ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**పాటించాల్సిన జాగ్రత్తలు..**

స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదు అని, సాధారణ యాంటీ బయోటిక్స్, జ్వరం మందులను ఇస్తే తగ్గిపోతుందని, అందువల్ల దీని గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. అయితే లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇక ఈ వ్యాధి సోకిన వారు ద్రవాహారం అధికంగా తీసుకోవాలి. కొబ్బరినీళ్లు, వెజిటబుల్ సూప్, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలి. అలాగే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. తెల్ల అన్నం, మజ్జిగ అన్నం, కిచిడీ, ఓట్ మీల్, ఉడకబెట్టిన ఆలుగడ్డలు, పెరుగు, పెసలు, అరటి పండ్లు, బొప్పాయి, క్యారెట్లు, గుమ్మడికాయలు వంటి ఆహారాలను తీసుకుంటే శరీరానికి పోషకాలు లభించి వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఇక ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే మీ ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగు నీరు లేకుండా, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఇళ్లలో పురుగులు లేకుండా చూసుకోవాలి. ఇంట్లో ఫ్లోర్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. ఈ విధమైన జాగ్రత్తలను పాటిస్తే ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటారు.

# రోజులో ఎక్కువ సార్లు ఛాయ్, కాఫీ తాగుతున్నారా.. అయితే.. జాగ్రత్త..

హెల్త్ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఉదయాన్నే కాఫీ లేదా టీ తాగితేనే రోజు మొదలవుతుంది అనే వారు చాలా మంది ఉంటారు. ముఖ్యంగా చలికాలంలో చాలామంది విపరీతంగా ఛాయ్, కాఫీ తాగుతుంటారు. అయితే ఇలా నిరంతరం టీ, కాఫీ ఎక్కువ మొత్తంలో తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధికంగా కెఫిన్ తీసుకోవడం వల్ల గుండె సమస్యలు, నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రోజులో టీ%-%కాఫీలను పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు.



టీ, కాఫీ తాగడం ఒక సాధారణ అలవాటు. కానీ కొంతమంది రోజుకు ఎక్కువసార్లు తీసుకుంటుంటారు. ముఖ్యంగా టీ లో అధికంగా కెఫిన్ ఉండటం వలన దాని ప్రభావం శరీరంపై ప్రతికూలంగా పడుతుంది. అధిక కెఫిన్ కారణంగా ఆందోళన, నిద్రలేమి, ఒత్తిడి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే టీ లో ఉండే టానిన్లు ఎక్కువగా తీసుకుంటే దంత సమస్యలు కూడా రావచ్చు. అదనంగా రోజులో అనేకసార్లు టీ తాగడం వల్ల గ్యాస్, కడుపు నొప్పి, అసిడిటీ వంటి సమస్యలు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రత్యేకంగా ఉదయం లేవగానే టీ తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

టీ ఆకుల్లో స్వయంగా పెద్దగా కేలరీలు ఉండవు. గ్రీన్ టీ, బ్లాక్ టీ లాంటివి వేడి నీటితో కలిపి తాగితే కేవలం 250 ml లో సుమారు 3 కేలరీలు మాత్రమే ఉంటాయి. అంతేకాదు టీ లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో ఆరోగ్యానికి కొన్ని విధాలుగా మేలు చేస్తాయి. అయితే టీలో పాలు కలిపితే దాని కేలరీలు గణనీయంగా పెరుగుతాయి. రోజుకు అనేకసార్లు పాలతో టీ తాగే అలవాటు బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని న్యూట్రిషియన్లు చెబుతున్నారు.

మొత్తానికి, టీ-కాఫీ పరిమితంగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. కానీ అధికంగా తీసుకుంటే శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సమాచారం అంతా మేము ఇంటర్నెట్ నుంచి గ్రహించాం. మీరు దీన్ని ఫాలో అయ్యేముందు న్యూట్రిషన్ సంప్రదించడం ఉత్తమం.

# ఐపీఎల్ 2026 మెగా వేలం.. టోర్నీ నుంచి మరో భీకర బ్యాట్స్‌మెన్ ఔట్




స్పోర్ట్స్ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్-2026 వేలానికి ముందే బిగ్ ప్లేయర్లు షాకుల మీద షాకులిస్తున్నారు. ఇప్పటికే డూప్లెసిస్, ఆండ్రీ రస్సెల్ లాంటి ఆటగాళ్లు టోర్నీకి దూరమయ్యారు. తాజాగా మరో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ రాబోయే ఐపీఎల్ ఎడిషన్‌కు దూరం కాబోతున్నాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఐపీఎల్-2026 వేలానికి తన పేరును నమోదు చేసుకోలేదు. అయితే, ఈ విషయం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వేలం కోసం రిజిస్టర్ చేసుకున్న 1,355 మంది ఆటగాళ్ల జాబితాలో కామెరాన్ గ్రీన్, వెంకటేశ్ అయ్యర్, రవి బిష్ణోయ్ వంటి ప్రముఖులతో పాటు మ్యాక్స్‌వెల్ పేరు లేకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. గత రెండు సీజన్లలో మ్యాక్స్‌వెల్ ప్రదర్శన అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, వేలంలో అతనికి డిమాండ్ ఉంటుందని అందరూ ఊహించారు. కానీ, అతడు వేలానికి పేరే నమోదు చేసుకోకపోవడంతో దాదాపు అతడు ఐపీఎల్ నుంచి నిష్క్రమించినట్లేనని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

మరోవైపు సౌతాఫ్రికా ప్లేయర్ ఫాఫ్ డుప్లెసిస్, మొయిన్ అలీ ఐపీఎల్‌తో పాటు జరిగే 11వ ఎడిషన్ పాకిస్తాన్ సూపర్ లీగ్ లో ఆడబోతున్నారు. మరో పవర్ హిట్టర్ ఆండ్రీ రస్సెల్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు 'పవర్ కోచ్'గా నియమితుడైన విషయం తెలిసిందే. 37 ఏళ్ల గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను గత నెలలో ఐపీఎల్ 2026 గడువు తేదీకి ముందే పంజాబ్ కింగ్స్ జట్టు విడుదల చేసింది. గత మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 4.2 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయం కారణంగా అతను గత సీజన్‌లో పూర్తి స్థాయిలో ఆడలేకపోయాడు. దీంతో అతని స్థానంలో వచ్చిన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్‌ను కింగ్స్ రిటైన్ చేసుకుంది.

# గంభీర్ కు షాక్...టీమిండియా కోచ్ గా సెహ్వాగ్?

స్పోర్ట్స్ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో భారత జట్టు వరుసగా టెస్ట్ సిరీస్ లు కోల్పోతున్న సంగతి తెలిసిందే. సొంత గడ్డపై గతంలో న్యూజిలాండ్, మొన్న దక్షిణాఫ్రికా చేతిలో భారత జట్టు వైట్ వాష్ అయింది. గౌతమ్ గంభీర్ తీసుకుంటున్న చెత్త నిర్ణయాల కారణంగా, సొంతగడ్డపై కూడా భారత జట్టు విఫలమవుతోందని విమర్శలు వస్తున్నాయి. అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు కూడా ఈ అంశంపై ఫైర్ అవుతున్నారు. ఇక చాలా మంది అభిమానులు అయితే, కోచ్ పదవిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

గౌతమ్ గంభీర్ స్థానంలో రవి శాస్త్రీని మరోసారి కోచ్‌గా తీసుకోవాలని కొంతమంది డిమాండ్ చేస్తున్నారు. మరి కొంతమంది మహేంద్ర సింగ్ ధోనికి ఛాన్స్ ఇవ్వాలని అంటున్నారు. అయితే నేషనల్ మీడియా కథనాల ప్రకారం, టి20 వరల్డ్ కప్ అయిపోయే వరకు గౌతమ్ గంభీర్ కోచ్ గా కొనసాగుతాడట. ఆ తర్వాత అతన్ని తప్పించే ఛాన్స్ లో ఉన్నట్లు సమాచారం అందుతోంది.

అదే జరిగితే గౌతమ్ గంభీర్ స్థానంలో వీరేంద్ర సెహ్వాగ్ కు అవకాశం రాబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. భారత జట్టుకు గతంలో సుదీర్ఘకాలం పాటు వీరేంద్ర సెహ్వాగ్ సేవలందించాడు. అలాంటివాడు భారత జట్టుకు కోచ్ గా వస్తే, ఫలితాలు బాగుంటాయని భారత క్రికెట్ నియంత్రణ మండలి పెద్దలు చర్చలు చేస్తున్నారట. దీనిపై అతి త్వరలోనే క్లారిటీ రానున్నట్లు సమాచారం.



# రెజ్లర్స్‌కు షాక్.. పిటిషన్లు కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు



స్పోర్ట్స్ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఢిల్లీ హైకోర్టులో అగ్రశ్రేణి రెజ్లర్లు బజరంగ్ పునియా, సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్, సత్యవర్త్ కడియన్‌లకు ఎదురుదెబ్బ తగిలింది. భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలను సవాలు చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. రెజ్లర్లు కోర్టు ఎదుట హాజరుకాకపోవడంతో.. హైకోర్టు పిటిషన్లను కొట్టివేసింది. సంజయ్ సింగ్ డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్ష ఎన్నికల్లో అనితా షియోరన్‌పై గెలుపొందారు. అనితకు రెజ్లర్ల మద్దతు తెలిపారు.


నవంబర్ 27న ఈ కేసును విచారించిన జస్టిస్ మినీ పుష్కర్ణ విచారణ సమయంలో పిటిషనర్లు ఎవరూ కోర్టుకు రాకపోవడాన్ని గమించారు. ఈ అంశం పలుసార్లు విచారణకు వచ్చినా విచారణకు హాజరుకాలేదు. దాంతో కోర్టు 'ఈ విషయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పిటిషనర్లకు ఆసక్తి లేనట్లు కనిపిస్తోంది' అని పేర్కొంది. భారత రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలు న్యాయమైన, పారదర్శక వాతావరణంలో జరుగలేదని రెజర్లు ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో లోపాలు, అక్రమాలు జరిగాయంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, విచారణకు రెజర్లు హాజరుకాకపోవడంతో ఆయా పిటిషన్లు ఢిల్లీ కోర్టు కొట్టివేసింది.

# అలాంటి ఆటగాళ్లు వదులుకోవడం అంత తేలికైన విషయం కాదు : హేమంగ్ బదానీ




స్పోర్ట్స్ న్యూస్, 02 డిసెంబర్ (క్రాంతి న్యూస్): దక్షిణాఫ్రికా డ్యాషింగ్ బ్యాట్స్‌మెన్ ఫఫ్ డు ప్లెసిస్‌ను జట్టును తప్పించడం అంత తేలిక నిర్ణయం కాదని ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదాలీ పేర్కొన్నారు. డు ప్లెసిస్ తన ఐపీఎల్ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రైజింగ్ పూణె సూపర్‌జెయింట్స్ బరిలోకి దిగాడు. గత సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌లో సభ్యుడిగా ఉన్నాడు. అయితే, బదానీ మాట్లాడుతూ 'ఫఫ్ డు ప్లెసిస్ లాంటి ఆటగాడిని వదులుకోవడం అంత సులభం కాదు. సంవత్సరాలుగా ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించాడు. అతని జట్టులో నుంచి తప్పించడం కఠినమైన నిర్ణయం' అని జియోస్టార్‌లో జరిగిన టాటా ఐపీఎల్ రిటెన్షన్ షోలో బదానీ వ్యాఖ్యానించాడు.

మరింత దూకుడుగా ఉండే, జట్టు ఆటతీరుకు అనుగుణంగా మారే యువ ప్లేయర్ల కోసం ప్రయత్నించాల్సిన సమయం ఆసన్నమైందని భావించామని తెలిపాడు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ జాక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌ను విడుదల చేయాలనే నిర్ణయంపై బదానీ స్పందిస్తూ.. గత సీజన్‌లో ప్రదర్శన ఆధారంగా అతనికి మద్దతు ఇచ్చామని.. కానీ అతనికి రూ.9 కోట్లు ఇవ్వడం సాధ్యం కాదని ప్రస్తుతం భావించి.. అతన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌లో మంచి భారతీయ ప్లేయర్లు ఉన్నారని.. కానీ ఓపెనింగ్ జోడీపై పని చేయాల్సిన అవసరం ఉందని భారత జట్టు మాజీ హెడ్‌కోచ్ అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డారు. నితీశ్ రాణా, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్, కరుణ్ నాయర్ జట్టులో ఉన్నారని.. టాప్ ఆర్డర్‌లో ఎవరు ఎక్కడ ఆడాలో నిర్ణయించాల్సి ఉంటుందన్నారు.



# దిగజారి ప్రవర్తిస్తున్నారు..

## ఇలాంటి ధోరణి ప్రోత్సహించకూడదంటూ –జాన్వీ కపూర్

సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తున్న తీరు కొందరికి అసహనాన్ని కలిగిస్తోంది. కొన్నిసార్లు నటుడు మరణించకముందే.. కొందరు యూట్యూబ్ ఇన్ఫ్లుయేన్సర్లు చనిపోయినట్లుగా వీడియోలను క్రియేట్ చేస్తుంటారు. అంతేకాకుండా వాటిని వైరల్ చేసి అభిమానులను ఆందోళనకు గురి చేస్తుంటారు. అలాగే పలు మీమ్స్ కూడా చేస్తారు. ఇటీవల లెజెండరీ యాక్టర్ ధర్మేంద్ర మరణించకముందే పలు వార్తలు సోషల్ మీడియాను షేక్ చేసిన విషయం తెలిసిందే. దీంతో అభిమానులు కంగారు పడటంతో.. ఈ విషయంపై ఆయన కూతురు స్పందించి క్లారిటీ ఇవ్వడంతో పుకార్లకు చెక్ పడింది. కానీ ఈ వార్తలు వచ్చిన కొద్ది రోజులకే ధర్మేంద్ర మరణించారు. ఇక సెలబ్రిటీలు మరణించిన సమయంలో మీడియా ప్రవర్తించే తీరుపై ఇప్పటికే ఎంతోమంది తమ అభిప్రాయాన్ని చెప్పిన సంగతి తెలిసిందే.

తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ కపూర్ తన తల్లి చనిపోయినప్పుడు కూడా కొందరు దారుణంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేస్తూ సెన్సేషనల్ కామెంట్స్ చేసింది. “నేను ఇండస్ట్రీకి రాకముందే మా అమ్మ నన్ను విడిచి వెళ్లిపోయింది. అయితే నేను ఇండస్ట్రీకి వచ్చాక.. నా తల్లిని గుర్తు చేసుకుని చేసిన కామెంట్స్‌పై కొందరు చాలా దారుణంగా మీమ్స్ క్రియేట్ చేశారు. అంతేకాకుండా నన్ను టార్గెట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఈ సమయంలో నేను చెప్పినవాటన్నింటినీ తప్పుగానే చూసేవారు. నా తల్లి మరణించిందని బాధపడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని అనుకోలేదు. ఇటీవల ధర్మేంద్ర విషయంలోనూ కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు.

సెలబ్రిటీల విషయంలో ఇలా జరగడం మొదటిసారి కాదు. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తూ.. వైరల్ చేసి ఇబ్బంది పెడుతుంటారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదు. లేదంటే చాలా దారుణాలు సృష్టించి సెలబ్రిటీల జీవితాలతో ఆడుకుంటారు” అని చెప్పుకొచ్చింది. కాగా.. జాన్వీ కపూర్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన ‘పెద్ది’ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో స్టార్స్ జగపతి బాబు, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్ వంటి వారు ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి

## .. రణ్‌వీర్ కీలక నోట్ విడుదల






బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ఇటీవల ‘కాంతార: చాప్టర్1’ సినిమాపై వివాదాస్పద కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకల్లో ఏకంగా రిషబ్ శెట్టి మంజూరీ దేవతపై తెరకెక్కించిన సీన్లలో ఒకటైన ఓ అనే శబ్దాన్ని స్టేజ్‌పై కామెడీగా చేసి చూపించి ట్రోల్స్ ఎదుర్కొంటున్నాడు. ఇక ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన వారంతా రణ్‌వీర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని అంత అద్భుతమైన సీన్‌ను జోక్‌గా చూపించడంపై మండిపడుతున్నారు. ఇలాంటి సినీ సెలబ్రిటీలకు బాగా అలవాటు అయిందని స్టేజ్‌పై ప్రవర్తించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తానికి రణ్‌వీర్ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. దీంతో రణ్‌వీర్, సారా అర్జున్ కాంబోలో డిసెంబర్ 5న రాబోతున్న ‘ధురంధర్’ చిత్రాన్ని కూడా విడుదల అడ్డుకుంటామని హెచ్చరించారు. క్షమాపణలు చెప్పకుంటే ఏం చేయడానికైనా సిద్ధమే అన్నట్లుగా నెటిజన్ల తీరు ఉంది. ఇక ఈ వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఆయనపై కంప్లైంట్ కూడా చేసింది. ఈక్రమంలో.. తాజాగా, రణ్‌వీర్ క్షమాపణలు చెప్తూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కీలక నోట్ విడుదల చేశాడు. “నేను ఇటీవల ‘కాంతార:చాప్టర్1’ సినిమాపై చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారు.

కానీ రిషబ్ చాలా బాగా చేశారని చెప్పడం కోసం నేను అలా నటించాను. ఆ సన్నివేశాల్లో నటించడం ఎంత కష్టమో నా కూడా తెలుసు. ఎంతో కష్టమైన సన్నివేశాల్లోనూ అద్భుతంగా చేయగలరు కాబట్టే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతి సంప్రదాయం మీద నాకు గౌరవం ఉంది. అలాంటప్పుడు కామెడీగా ఎందుకు చేస్తాను. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే దయచేసి నన్ను క్షమించండి. ఇంకోసారి ఇలాంటి తప్పు చేయను. నా ఉద్దేశం రిషబ్‌ను కించపరచాలని కాదు అర్థం చేసుకోండి” అని రాసుకొచ్చారు. దీంతో ఈ వివాదానికి కాస్త చెక్ పడినట్లు అయింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com